# భాగ్యరేఖ

- గోగులపాటి శ్రీధర్ రావు

**'ప్రఖ్యాత హస్త సాముద్రికవేత్త, జాతకరత్న, దేవీ ఉపాసకులు పీకే రావుగారు వేంచేసి యున్నారు. వీరు మీ ముఖము చూచియే భవిష్యత్తులో జరుగు అన్ని విషయములను చెప్పగలరు. ఉద్యోగం, వివాహం, వ్యాపారం, కోర్టు వ్యవహారములు, లాటరీ, ఆరోగ్యం, సంసారంలో చిక్కులు.. వగైరా అనేక విషయములను తమ ఉపాసనా బలంచే చెప్పగలరు'. వెంటనే సంప్రదించండి. రూమ్ నంబర్ 111, క్రేజ్ ఇంటర్నేషనల్, పంజగుట్ట, హైదరాబాద్. 'దుష్ట గ్రహ',' బాలగ్రహ' నివారణ వీరి ప్రత్యేకత.**

ప్రతి రోజూ లంచ్ టైమ్‌లో అబిడ్స్ తాజ్‌మహల్ హోటల్‌కు వెళ్ళడం మూర్తికలవాటు. అలాగే ఆరోజు వెళ్తూంటే హోటల్ ముందు ఈ బోర్డు కన్పించింది. 'ఎక్కడో విన్నట్టుగా వుందే ఈ పేరు'. గతంలో ఈ తాజ్‌లోనే ఇతగాడు బస చేసినట్టుందే. ఏమో! చాలా ఏళ్ళయింది. తీవ్రంగా ఆలోచించాడు గానీ గుర్తు రావడం లేదు. లంచ్ అయింది. ఆఫీసుకెళ్ళి సీటులో కూర్చున్నాడు గానీ పీకే గురించే ఆలోచిస్తున్నాడు. ఫైళ్ళు కదలడం లేదు. మొత్తానికి సాయంత్రం ఆఫీసు వదిలే సమయానికి 'స్పార్క్' లాగా మెదిలింది తనకూ, ఈ పీకేకీ గల సంబంధం.

*** *** ***

సరిగ్గా తాను ఉద్యోగాన్వేషణలో హైదరాబాద్ నగరంలో తిరుగాడుతున్నప్పుడు తటస్థపడ్డాడీ పీకే. ఎక్కడెక్కడ తిరిగినా కళ్ళు తిరిగేవి, కాళ్ళరిగేవి గానీ ఉద్యోగం దొరికేది కాదు. విసిగి వేసారిపోయిన రోజుల్లో ఇతడు హైదరాబాద్ అబిడ్స్ తాజ్‌లోనే వుండేవాడు. ఆశతో ఈ రావు గారి రూమ్‌కెళ్ళాడు. వెళ్ళేటప్పటికక్కడ చాలా మంది వున్నారు. తన వంతు వచ్చేటప్పటికి రెండు గంటలు పట్టింది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా అంతా కనిపెడుతూ కూర్చున్నాడు. ప్రతి వానికీ కొంత చెప్పడం, ఏదో ఒకటి కాగితం మీద రాసివ్వడం, ఏదో చెప్తూ జాగ్రత్త! అని హెచ్చరించడం జరుగుతోంది.

రకరకాల ప్రక్రియలకు వేర్వేరు ఏర్పాట్లున్నాయి. రావుగారు డబ్బు తీసుకోరు. వారి అసిస్టెంట్ వసూలు చేస్తాడు. మూర్తి వంతు వచ్చింది. నమస్కారం పెట్టి తెచ్చిన అరటి పండ్లను భక్తితో సమర్పించాడు.

'మీ పేరూ, గోత్రమూ కావలసిన పని గాని, ప్రశ్న గానీ క్లుప్తంగా ఈ చిన్న కాగితం మీద రాసి సంతకం పెట్టండి' అంటూ ఒక చిన్న కాగితాన్నిచ్చారు స్వామీజీ. వెంటనే దాంట్లో తననుకున్నదేమిటో గబగబా రాసి ఆయనకివ్వబోయాడు మూర్తి. అబ్బే! నాకివ్వక్కర్లేదు. ఎనిమిది మడతలు పెట్టి ఇక్కడ పెట్టండి అన్నారు పీకే. అలాగే చేశాడు మూర్తి. ఆయన ఆ చీటీని తెరవలేదు. మడత విప్పలేదు. రెండు కళ్ళూ మూసుకుని భ్రుకుటిని చిట్లించాడు. 'దేవీ! వరదే వతా!' అంటూ ఏమేమో అన్నాడు. మూర్తి వంక చూసి "ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో యున్నారు. పెళ్ళి కాలేదు, అవునా?"

"అవును".

"ఈ సంవత్సరాంతానికి ఉద్యోగం తప్పక వస్తుంది. ఏదీ మీ కుడి చేయి ఇలా చూపించండి ఓసారి! ఆ! చూడండిది. ఇదే మీ భాగ్యరేఖ. మీ భవిష్యత్తంతా ఇక్కడే, ఇందులో వుంది. చూడండెలా వుందో! ఎక్కడా బ్రేకు లేదు. ఉద్యోగం, ఇల్లూ టకటకా వచ్చేస్తాయి. మంచి భార్య లభిస్తుంది. తిరుగు లేదు మీ భాగ్యరేఖకు. మీకింకేమైనా సందేహాలున్నా, అడగాలనుకున్నా, నిర్మొహమాటంగా అడగవచ్చు. మూర్తి తబ్బిబ్బై పోయి ఏమడగాలో తెలియక 'ఏమీ లేదు' అని మాత్రం అనగలిగాడు. యథా ప్రకారం స్వామీజీ ఓ చిన్న కాగితం మీద ఏదో రాసి మడత పెట్టి కవర్లో వుంచి అతికించి మూర్తికిస్తూ పదకొండు శనివారాలు నీకిష్టదైవమైన ఆంజనేయ స్వామికి పూజ చేసిన తర్వాత ఆ కవరు విప్పి దాంట్లో పెట్టండి" అని ఆదేశించాడు. 'నా ఇష్టదైవం హనుమంతుడని ఆయనకెలా తెలుసో' అనుకున్నాడు మూర్తి.

ఓ మంచి రోజు చూసి స్వామి చెప్పినట్టు సశాస్త్రీయంగా పూజ మొదలుపెట్టాడు మూర్తి. ఎప్పుడు ఆ కవరు విప్పి చూద్దామా!అని వుంది కాని గడువు ముందు విప్పాలంటే భయంగా వుంది. చివరికెలాగో గడువు పూర్తయ్యే రోజు వచ్చేసింది. విప్పి చూశాడు. 'అద్దెను అడగవద్దు' అన్న అష్టాక్షరీ మంత్రం వుందందులో. అర్థం కాలేదు మూర్తికి. ఏమిటిది? ఇల్లంటూ ఒకటుంటే గదా! అద్దె ప్రసక్తి వచ్చేది? స్వామీజీ రాసిన దానికి అర్థం పర్థం లేదు. సొంతంగా ఇల్లుండి అద్దెకిస్తే అవ్వడనుకోవచ్చు ఇవన్నీ. అసలైనా ఆకళింపు చేసికోవల్సిందేముంది ఇందులో అనుకుంటూ ఇక దీన్ని గురించి ఆలోచించవలసిన పని లేదన్న నిర్ణయానికి వచ్చాడు మూర్తి.

*** *** ***

కాల చక్రం తిరుగుతూనే వుంది. నాలుగైదు నెలలు గడిచాయి. హఠాత్తుగా టెలీకమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ ఇంజనీర్‌గా అపాయింట్‌మెంట్ ఆర్డర్ వచ్చింది. తిరువనంతపురంలో ఒక ఏడాది పాటు ట్రైనింగ్‌కు వెళ్ళాలనీ, నెల లోపల కావలసిన ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేసి పంపాలనీ అందులో సారాంశం. మూర్తి ఆనందానికి అవధుల్లేవు. ఈ వార్త ఎలా తెలిసిందో పెళ్ళి సంబంధాలు టకటకా వచ్చేశాయి. ఒక చక్కని చుక్కని సెలెక్టు చేసుకుని ట్రైనింగ్ మధ్య కాలంలో వచ్చి హైదరాబాద్‌లోనే పెళ్ళి చేసుకున్నాడు. ట్రైనింగ్ అయిపోయిన వెంటనే హైదరాబాద్‌లోనే పోస్టింగ్ ఇచ్చారు. ఏడాది లోపలే బాబు పుట్టాడు. వాడు పుట్టిన వేళా విశేషమేమో హౌసింగ్ బోర్డులో ఓ ఫ్లాటు లాటరీలో తగిలింది వాడికి రెండో సంవత్సరం రాగానే. డిపార్ట్‌మెంట్ లోన్ తీసుకుని కొంత, ఇతరత్రా కొంత డబ్బు సమకూర్చుకుని గృహప్రవేశం చేశాడు ఒక శుభముహూర్తాన మూర్తి. బుజ్జి గాడికి స్కూల్లో చేర్పించే వయసు వచ్చింది. ఒక మంచి కాన్వెంటు సెలెక్ట్ చేస్తే డొనేషన్ కట్టాలన్నారు స్కూలు వాళ్ళు. భార్యాభర్తలు ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుని ఓ నిర్ణయానికొచ్చారు. ఇంట్లో ఒక పోర్షన్ అంటే ఒక రూమ్‌ను అద్దెకివ్వాలనీ, అప్పుడు కాస్త వెసులుబాటుగా వుంటుందనీ, ఎక్కువ బాదరబందీ లేని ఒక భార్యాభర్తలకు ఇద్దామని సలహా ఇచ్చింది శ్రీమతి. 'టులెట్' బోర్డ్ తగిలించారు. వస్తున్నారు, చూస్తున్నారు, పోతున్నారు చాలామంది. సమస్యల్లా కామన్ బాత్‌రూమ్, లేవరేటరీలవటం. హౌసింగ్ బోర్డు



ఇల్లు కదా! అయితే ఎట్టకేలకు మూర్తి ఓ రోజున హుషారుగా 'లక్ష్మి, లక్ష్మి' అంటూ పిలుస్తూ 'నా తెలివి తేటలన్నీ ఉపయోగించి ఓ ఆఫీసర్‌కు మన ఫ్రంట్ రూమ్ కిరాయికిచ్చా'నన్నాడు. కంగారు పడాల్సిన అవసరం లేదనీ, వాళ్ళు ప్రొద్దున పది గంటలకు వచ్చి సాయంత్రం ఆరు గంటలకు వెళ్ళిపోతారనీ, బాత్ రూమ్ గట్రా వాడుకోరనీ, అడగ్గానే అద్దె ఓ 'నెల అడ్వాన్స్ ఇచ్చారనీ చెబుతూ 'ఇదిగో అద్దె డబ్బు' అంటూ చేతిలో పెట్టాడు. లక్ష్మి చాలా సంతోషించింది. మూర్తి ఆనందానికి అవధుల్లేవు.

*** *** ***

రాయుడుగారు ఆఫీసు పెట్టేశారు ముందు గదిలో. ఆరడుగుల విగ్రహం. బుర్ర మీసాలు. పిల్లి గడ్డం, గళ్ళ లుంగీ, ఆపైన ఖద్దరు లాల్చీ. ఇదీ ఆయన పర్సనాలిటీ. అతడ్ని చూడగానే బుజ్జిగాడు భయపడిపోయాడు. లక్ష్మికూ్కడా కొంచెం భయం వేసింది. రాయుడు గారితో ఎప్పుడూ ముగ్గురు చారల, గళ్ళ షర్టుల వాళ్ళుం టారు. ఒకడు మాత్రం తప్పనిసరిగా రూమ్‌లోనే వుంటుంటాడు. మిగతా వాళ్ళు ఎప్పుడూ బయ టకు వెళ్తుంటారు, వస్తుంటారు. 'అసలేమాఫీసండీ వీళ్ళది' అని అడిగింది లక్ష్మి భర్తని. 'ఏదో చెప్పబోయాడు కానీ నాకూ క్లియర్‌గా తెలీదు. 'అదేదో ఎక్స్‌పోర్ట్ బిజినెస్ అన్నట్టు గుర్తు. వచ్చే నెల అద్దె ఇస్తాడుగా! అప్పడడుగుదాంలే!' అన్నాడు మూర్తి.

రెండో నెల ప్రవేశించింది. రాయుడు అద్దె ఇవ్వలేదు. జనం మాత్రం వస్తున్నారు. పోతున్నారు. ఎప్పుడూ ఆఫీసు బిజీ. రాయుడు దర్శనమే దొరకడం లేదు. మూర్తి ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేటప్పడికి ఆ రూమ్ తాళం వేసి వుంటోంది. అలా అలా రెండో నెల అయిపోవచ్చింది. అద్దె డబ్బులు మాత్రం రాలేదు. మూడో నెల ప్రవే శించగానే ఇక లాభం లేదని ధైర్యం చేసి మూర్తి ఆఫీసుకి సెలవు పెట్టాడు అద్దె డబ్బులు వసూలు చేయడానికి. రూమ్ తలుపు కొట్టాడు. ఎవరో లోపల్నుంచే "కౌన్ హై?" అని అరిచారు. "మై మూర్తీ హు, దర్వాజా ఖోలో" అన్నాడు. "మూర్తి నై, గీర్తీ నై. బాద్ మే బాత్‌కరో చలేజావ్" అని గట్టిగా అరిచిన అరువులు వినిపించాయి. లోపల గ్లాసుల చప్పుడైంది. మూర్తికి ధైర్యం చాలలేదు మళ్ళీ తలుపు కొట్టడానికి. ఆరోజుకి వూరుకున్నాడు. "వాడెవడో అలా అన్నాడు. రాయుడునే డైరెక్టుగా అడిగితే సరి! వాళ్ళతో పనేమిటి?" అని సమాధానపర్చుకున్నాడు. కాని రాయుడు వస్తున్న సూచనలు ఎక్కడా కనిపించడం లేదు. లక్ష్మికి చెప్పాడు కాస్త రాయుడింటికి వచ్చే టైమింగ్ చూస్తూ కనిపెట్టమని.

మూడో నెల కూడా దాటింది. రూమ్‌లో ఎవరుంటున్నారో కూడా తెలియడం లేదు. లక్ష్మి ఎంతగా అబ్జర్వు చేసినా ఎవరో ఒకరు కాస్త మాసిన గడ్డంతో తరచూ కన్పిస్తున్నాడు తప్ప మిగతా వాళ్ళెవరో తెలియడంలేదండి. ఓ రోజు ఇది ఇలా కాదని మూర్తి నిఘా వేస్తూ ముందర హాల్లో కూర్చున్నాడు. పదకొండు గంటలైంది. ఎవరో ఒక తను వచ్చి తాళం తీస్తున్నాడు. "ఎవరు మీరు?" అన్నాడు మూర్తి. "అతను గట్టిగా మీరెవరో చెప్ప సార్?" అన్నాడు. మూర్తి అవాక్కయ్యాడు. "నేనెవర్నంటారేమిటండీ! నేనే ఇంటి ఓనర్ని". "అయితే!" గడ్డం వాడు విసుక్కున్నాడు. తలుపు తీసుకుని వెళ్ళి వెంటనే ధడేల్‌న వేసేసుకున్నాడు.

తలుపు దబదబ కొట్టాడు మూర్తి. విసుగ్గా

తలువు తీసి 'ఏం?' అన్నాడు వాడు.

"రాయుడు గారెప్పుడొస్తారు?" బెరుగ్గానే ప్రశ్నించాడు మూర్తి.

"రాయుడు గారా? ఎవడాడు?"

"అదే ఈ ఇల్లు అద్దెకు తీసుకున్నాడే ఆయన!"

"రాయుడు గారంటూ ఎవ్వరూ లేరిక్కడ. మా హెడ్ హౌస్పేన్ సాబ్. ఆయన పేరు పొరపాటు పడుతున్నారా! ఏంటి కత?" అనే సరికి మూర్తి పక్కనున్న లక్ష్మికి మతి పోయింది.

"అదేనండీ!ఎత్తుగా వుంటారు. కొద్దిగా పిల్లి గడ్డం వుంటుంది ఆయన!'

"ఆయనే మా హౌస్పేన్ సాబ్. ఆయన దుబాయ్ కెళ్ళిండు. ఇప్పుడేడొస్తాడు. ఇంకా మూణ్ణెల్లు పట్టొచ్చు ఏం పని మీకు ఆయనతో. దుబాయ్ గిట్ట వెడ్తాడా ఈ సారు?"

"దుబాయ్ వెళ్ళినట్టే వుంది మా బ్రతుకు. రూమ్ రెంట్ ఇవ్వాలి. మూడ్నెల్ల నుంచి ఇవ్వటం లేదు. అందుకని అడుగుదామని వచ్చాం!

"గట్లనా! ఆయనైతే గిప్పుడు రాడు. మాకేమీ మీ కిరాయి మాట తెల్వదు. ఇంకా రెండు మూడ్నెలల్లో వస్తాడు గదా, అప్పుడంతా ఇచ్చేస్తార్లే!"

"అసలు మీరేం పని చేస్తుంటారు' చాలా నిగ్రహించుకుని అడిగాడు మూర్తి.

"గల్ఫ్ దేశానికి ఇక్కడ్నించే తోల్తుంటాం మందిని. మస్తుగ పంపిస్తుంటాం. ఎవరైనా వుంటే ఛెప్పండి'

అర్థమైపోయింది మూర్తికి. "తనకెప్పుడు ఆ హౌస్పేన్ గాడొచ్చి డబ్బులిచ్చేట్టు!".

"సరే వుంటా. లోపల పని వుంది" అంటూ గడ్డపోడు తలుపులేసుకున్నాడు.

ఏమిటంతా. చివరికి అద్దె ఇమ్మని అడుగుదామన్నా వాడు లేడే. వీడేమో తెలియదంటాడు. ఆలోచిస్తూ కూర్చున్న మూర్తికి ఈ బోర్డు తాజ్‌మహల్ హోటల్ దగ్గర ప్రత్యక్షమవ్వడంతో 'అద్దెను అడగొద్దు' అన్న ఆయన మంత్రం గుర్తుకొచ్చింది.



## వెంకటేష్ మాటే సెపరేటు

చేసిన సినిమాకే ఎక్కడా లేని పోజు కొట్టేస్తున్న నేటి నటీనటుల మధ్య ఈ ప్రఖ్యాత నిర్మాత కుమారుడు, తనకు తానే టాప్ హీరో అయిన వెంకటేష్‌లో మాత్రం అలాంటి పొగరు ఏమీ కన్పించదు. "ఎప్పటికప్పుడు తాను చేస్తున్న పాత్ర ద్వారా వీలైనంత వెరయిటీని ప్రేక్షకులకందించాలనే తపన తప్ప మరేమీ కన్పించని మంచి ఆర్టిస్టు వెంకటేష్" అంటోంది లిరిల్ నవ్వు అందం ప్రీతీ జింతా.

పీకే గాడి అంతు తేలుద్దామని బయల్దేరాడు.

*** *** ***

"ఏం నాయనా! చాలా కోపంగా వున్నావు! 'తన కోపమే తన శత్రువు' అన్న సుమతీ శతక పద్యాన్ని మర్చిపోయావా? సూక్తులెప్పుడూ మరవ కూడదు. మననం చేసుకుంటూ వుండాలి" అన్న పీకే రావును తీవ్రంగా చూస్తూ "మీ సూక్తులు కూడా బాగానే వున్నాయి. మీ సూక్తి వుందే 'అద్దెను అడగవద్దు' అనేది అది నా పాలిట చాలా బాగా వుంది. మీరు నా చెయ్యి చూసి నా భాగ్యరేఖకు ఎక్కడా బ్రేకు లేదన్నారే! అది కూడా బాగా వుంది" అన్నాడు మూర్తి. రావు గారు శాంతంగా "ఏం జరిగిందో సావధానంగా చెప్పు నాయనా!" అనడిగారు. మూర్తి అంతా చెప్పాడు.

"చూడు బాబూ! దేవి ఎప్పుడూ అసత్యం పలుకదు. 'అద్దను అడగవద్దు' అని అన్న మాట నిజమే. దాన్ని ఆకళింపు చేసుకుని ఆచరణలో పెట్టమని హెచ్చరిక కూడా చేశాను. గుర్తుందో లేదో నీకు? దానిలో అంతరార్థమేమిటనుకున్నావు? నీవు నీ ఇంటిని అద్దెకివ్వాల్సిందెవరికంటే వాళ్ళంతట వాళ్ళు నీవద్దకొచ్చి ప్రతి నెలా అద్దె డబ్బులిద్దామనే వుద్దేశంతో నీ చేత అద్దె అడిగించుకోక ఇచ్చేవాళ్ళకే అద్దెకివ్వాలని గాని ఇలాంటి రాయుడు లాంటి వాళ్ళకి గాదు. కిరాయికున్నవాడు యజమాని కష్టాన్ని కూడా దృష్టిలో వుంచుకుని కరెక్టుగా అద్దె ఇచ్చే సహృదయత గలవారికే అద్దెకివ్వాలని ఆ మంత్రం ఉద్దేశం. అదే ఆ అష్టాక్షరీ మంత్రంలోని ఉపదేశం. తర్వాత నీకోసం వచ్చిన రెండో విషయం. భాగ్యరేఖ గురించి వక్రంగా మాట్లాడావు ఆవేశంగా. ఆవేశం అనర్థ హేతువు నాయనా! భాగ్యరేఖను రూపాయిల్లో అంచనా వేసుకుని వుంటావు. లక్షలు కావాలనుకొని ఊహల్లో ఆకాశ హర్మ్యాలను నిర్మించుకుని వుంటావు. అత్యాశ పతనానికి హేతువు. మానవునకు ముఖ్యంగా కావలసినవి మూడు. తిండి, గుడ్డ, గూడు. ఈ మూడింటిలో నీకేం తక్కువని? చక్కటి ఉద్యోగం వచ్చింది. సలక్షణమైన భార్య, ప్రథమ సంతానమే కొడుకు. ఉన్న వూళ్ళో ఉద్యోగం, ఇల్లుఇంత చిన్న వయసులోనే అన్నీ అమిరాయి. ఇది నీ భాగ్యరేఖ కాదంటావా? ఎంతమంది నీకన్నా ఉన్నతమైన చదువు వున్నా ఉద్యోగాల్లేక అలమటిస్తున్నారు? ఒక్కసారి వెనక్కి తిరిగిచూడు. నీకేం తక్కువ? ధనంతోనే తృప్తి వుందనుకుంటే అంతకన్నా అవివేకం యింకోటి లేదు. మనిషికి కావలసింది తృప్తి. సంతృప్తే సంపద. సకటు మనిషికన్నా నీవెంత ఎత్తులో వున్నావో ఒక్క పారి ఆలోచించుకో. గుండె మీద చేయి వేసుకుని నేనేమైనా తప్పు మాట అన్నానా చెప్పు" అన్నాడు. 'తప్పు' అనడానికి నోట మాట రాలేదు. ఒప్పు అనడానికి ధైర్యం చల్లేదు. క్షమించమనడానికి పెదాలు కదల్లేదు. తల మాత్రం క్రిందికి వంగింది మూర్తికి.



## గ్లామర్ కోసం 'చిరు' జాగ్రత్తలు

ఈమధ్య వరుసగా హిట్టు మీద హిట్టు ఇస్తూ ప్రేక్షకుల్లో తన ఇమేజ్ ఏమీ తగ్గలేదని నిరూపించుకున్న మెగాస్టార్ చిరంజీవిని అందరూ 'మాస్టర్' సినిమాలో చాలా పెద్ద మనిషి తరహాగా కన్పించావని మెచ్చుకున్నారు. కానీ తరువాత ఆలోచించగా 'బాబూ ఒళ్ళు కొంచెం తగ్గించు" అన్న అంతరార్థం ఆ కామెంట్‌లో ఇమిడి వుందని గ్రహించి అర్జెంటుగా తగిన జాగ్రత్తలు తీసుకుని మళ్ళీ గ్లామరస్‌గా తయారయ్యాడు.